01ATP07FF_01ATP07FF.qxd 07-02-2023 PM 11:26 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 08 ఫిబ్రవరి 2023 — పేజీలు : 04


# సడలని సంకల్పం..వడుగూరు యాత్ర విజయవంతం..!

**- 34 గ్రామాలను చుట్టేసిన ll రోజుల ప్రజా సంక్షేమ యాత్ర - పెద్దారెడ్డితో పాటు పార్టీ ప్రతిష్టను మరింత పెంచిన యాత్ర**





యాత్రలో ఉప్పొంగిన యువతోత్సాహం

**తాడిపత్రి, ప్రభాతవార్త**

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జనంతో మమేకమవ్వాలనే సంకల్పంతో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్ర విజయవంతమైంది. 11 రోజుల పాటు మండలంలోని 34 గ్రామాలను చుడుతూ దాదాపు 100 కి.మీ. కాలినడకన సాగిన పెద్దారెడ్డి పాదయాత్రకు మండల వ్యాప్త ప్రజలు హారతులు పట్టారు. పెద్దారెడ్డి పాదయాత్రకు పిల్లలతో పాటు యువత, మహిళలు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు తమ సంఘీభావాన్ని తెలియజేయడం విశేషం.

**:కాసేపల్లి నుంచి పెద్దావడుగూరు వరకు..!**

గత నెల 26న కాసేపల్లి నుంచి అట్టహాసంగా ప్రారంభమైన ఈ ప్రజా సంక్షేమ యాత్ర నేటితో ముగియనుంది. పాదయాత్రలో భాగంగా ప్రతి రోజు ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పల్లెల్లోనే బస చేయడం, ఆ రోజు సాగిన పాదయాత్ర విశేషాలను చర్చించడం, ఆయా గ్రామాల్లోని పార్టీ బలాబలాను బేరీజు వేయడం, ప్రత్యర్థి పార్టీకి బలంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులపై ఆరా తీయడం, రానున్న ఎన్నికల నాటికి ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై స్థానిక నాయకులతో చర్చించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండు, మూడు గ్రామాల్లో మినహా చాలా చోట్ల పెద్దారెడ్డి పాదయాత్రకు ఆయన ఊహించిన దాని కంటే రెట్టింపు జనం తరలివచ్చారు. ఏ గ్రామంలో చూసినా పూలవర్షాలు, బాణాసంచా స్వాగతాలు, మహిళా హారతులు దర్శనమిచ్చాయి. పెద్దవడుగూరు మండలం వైసీపీకి, పెద్దారెడ్డికి పెట్టని కోటలాంటిదని నిరూపించడానికి ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు తమ శాయశక్తులా కృషి చేయడం గమనార్హం.

**ప్రత్యర్థులపై వాగ్బాణాలు..!**

పాదయాత్రలో ప్రజలను కలవడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని భావించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రత్యర్థుల పేరుతో సాగిన కరపత్రాల పంపిణీతో తన పంథాను మార్చుకున్నారు. అక్కడక్కడ ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో స్థానిక నాయకులతో కలిసి బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రత్యర్థుల తీరుపై ఘాటైన విమర్శలు గుప్పించడం ఆయన ఆరంభించారు. 35 ఏళ్లలో గత పాలకులు చేసిన అభివృద్ధి, మూడున్నరేళ్లలో తాము చేసిన అభివృద్ధిలో తేడాలను తేటతెల్లం చేస్తూ పెద్దవడుగూరు మండల ప్రజల్లో ఆయన ఆలోచనలు రేకెత్తించారు. ప్రజలను గత పాలకులు గౌరవించే తీరు, తాము గౌరవించే తీరులో వ్యత్యాసాలను వివరిస్తూ ప్రజలు మొదట కోరుకునేది వ్యక్తిగత గౌరవం, గుర్తింపేనని చాటిచెప్పేలా ఎమ్మెల్యే ప్రసంగాలు సాగాయి. ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం తమకే ఉన్నాయనే సందేశాన్ని పలు ప్రసంగాల్లో ప్రజలకు తెలిసేలా ఎమ్మెల్యే మాట్లాడారు.

**తరలివచ్చిన ప్రముఖులు..!**

పెద్దవడుగూరు మండలంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు పలువురు ప్రముఖులు తరలివచ్చి సంఘీభావం తెలుపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ప్రజా సంక్షేమ యాత్ర పేరుతో పెద్దారెడ్డి పాదయాత్ర చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ పాదయాత్రకు హాజరై ఇది పెద్దారెడ్డికే గాక పార్టీకి కూడా మరింత ప్రతిష్టను పెంచిందని పేర్కొనడం ప్రత్యేక ప్రశంసగా పేర్కొనచ్చు. హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, అనంతపురం ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు వెన్నపూస గోపాల్‌రెడ్డి, శివరామిరెడ్డి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నాయకులు ఫయాజ్‌బాషా, జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ వీరాంజినేయులు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించడం పెద్దారెడ్డి పాదయాత్రకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

**ముగింపు రోజు భారీ బహిరంగ సభ**

పాదయాత్రలో నేడు చివరిరోజు కావడంతో బుధవారం భారీ బహిరంగ సభతో నాయలకులు ముగింపు పలకనున్నారు. పంచెకట్టులో ప్రత్యేకంగా కనిపించే పెద్దారెడ్డికి ఆయనలానే పంచెకట్టులో వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని పార్టీ కార్యకర్తలు, నాయకులు పిలుపునివ్వడం విశేషం. ఈ బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పెద్దవడుగూరు మండల నాయకులు గూడూరు సూర్యనారాయణరెడ్డి, శరభారెడ్డి, చితంబరరెడ్డి, భాస్కరరెడ్డి, రంగస్వామి యాదవ్, వెంకటస్వామి గౌడ్, చిన్నవడుగూరు మహేశ్వరరెడ్డి, చిత్రచేడు రఘునాథరెడ్డి, కదరగుట్టపల్లి హరినాథరెడ్డి, కాసేపల్లి చల్లా రామకృష్ణారెడ్డి తదితరులు జన సమీకరణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జి-20 విదేశీ ప్రతినిధులు

**-ఆలయ ప్రాశస్త్యం, శిల్పకళ సంపద వివరాలను జి-20 విదేశీ ప్రతినిధులకు తెలియచేసిన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు**

**-వేలాడే స్తంభంను చూసి ఆశ్చర్యపోయిన జి-20 డెలిగేట్స్ -లేపాక్షి ఆలయం అద్భుతమన్న జి-20 విదేశీ ప్రతినిధులు**



ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం వద్ద జి-20 డెలిగేట్స్

**లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీవీరభద్రస్వామి ఆలయాన్ని జి-20 విదేశీ ప్రతినిధులు సందర్శించారు. మంగళవారం సాయంత్రం కర్నాటక రాష్ట్రం పావగడ నుండి లేపాక్షి ఆలయ సందర్శనకు జి-20 విదేశీ ప్రతినిధులు విచ్చేశారు. ముందుగా లేపాక్షి ఆలయం వద్దకు చేరుకున్న 29 మంది జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పూలమాలలతో వారిని సత్కరించి పూర్ణకుంభంతో జి-20 విదేశీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ఆ తరువాత లేపాక్షి ఆలయంలోకి వెళ్లిన జి-20 విదేశీ ప్రతినిధులకు అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆర్కియాలజిస్టులు సూర్యప్రకాష్, కమలహాసన్‌లు లేపాక్షి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, దేవాలయం నిర్మాణం, కట్టడాలు, సభామండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి వున్న ప్రాధాన్యత, కుడ్య వర్ణచిత్రాలు, శిల్పసందప, వాస్తు నిర్మాణశైలి, వ్యాపార, వాణిజ్య, ఆధ్యాత్మిక కళలకు ఉన్న కీర్తి, ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, న్యాటమండపం, సీతమ్మ పాదం, భోజనశాల, వేలాడే స్తంభం, 680 స్తంభాలు, తదితర వివరాలను జి-20 విదేశీ ప్రతినిధులకు తెలియచేశారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జి-20 విదేశీ ప్రతినిధులు ఆలయం అద్భుతమని పేర్కొన్నారు. ముఖ్యంగా వేలాడే స్తంభాన్ని చూసి వారు ఆశ్చర్యపోయారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, శిల్పకళా సంపద, చరిత్ర గురించి తెలుసుకుని ఆశ్చర్యచకితులయ్యారు. రాతిపైన చెక్కిన తెలుగు అక్షరాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. రామాయణం కాలం నాటి చరిత్ర తెలుసుకోగా జటాయువు పక్షి విగ్రహం చూసి పరవశులయ్యారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం, వేలాడే స్తంభం, తదితర స్థలాల్లో జి-20 విదేశీ ప్రతినిధులు సెల్ఫీలు దిగారు. లేపాక్షి ఆలయం సందర్శన సందర్భంగా తిలకించిన దృశ్యాలను వారి వారి సెల్‌ఫోన్లలో బంధించారు. లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం పట్ల వారంతా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం లేపాక్షి ఆలయం నుండి బయలుదేరి వెళ్లి అతి పెద్ద ఏకశిలానంది విగ్రహాన్ని జి-20 విదేశీ ప్రతినిధులు తిలకించారు. జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్, పెనుకొండ సబ్‌కలెక్టర్, అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు వీడ్కోలు పలికారు. జి-20 విదేశీ ప్రతినిధులు లేపాక్షి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ డాక్టర్ గోపినాథ్‌జన, డివైఎస్‌ఎఇ కె.వీరాంజినేయులు, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అసిస్టెంట్ సూపరింటెండెంట్‌లు డివి బోయి, పి.శ్రీనివాసరావు, ఎ.భానుప్రకాష్‌వర్మ, అనంతపురం సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ పి.బాలకృష్ణారెడ్డి, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, డిఎస్‌పిలు భవ్యకిషోర్, టిడి.యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో పర్యవేక్షిస్తున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ►





ఆలయం ఆవరణలో జి-20 డెలిగేట్స్

# విద్యుత్ సమస్యలపై దృష్టి సారించండి

**- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

అనంతపురం నగరంతోపాటు అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీల్లో విద్యుత్ సమస్యలపై దృష్టి సారించాలని ఆ శాఖ అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందితో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న సమస్యలను ఈ సందర్భంగా చర్చించారు. ప్రధానంగా నగరంలోని రాణినగర్ 1 నుంచి 5వ డివిజన్ వరకు జనశక్తి నగర్ ప్రాంతాలలో విద్యుత్ స్తంభాల మార్పు, కొత్త స్తంభాల ఏర్పాటు, ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్తుండటం వంటి సమస్యలు అధికంగా వస్తున్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటి వరకు 250 ఫిర్యాదులు రాగా 80 శాతం వరకు పరిష్కరించినట్లు ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా నవోదయ కాలనీ, రుద్రంపేట, టీవీ టవర్, నారాయణపురం ప్రాంతాలను ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నారని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ కొన్ని కుటుంబాలకు అందడం లేదని వారికి కూడా అందే విధంగా చూడాలని అన్నారు. విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మీ పరిధిలో లేని వాటి గురించి తమ దృష్టికి తీసుకొస్తే ఉన్నతాధికారులకు చర్చించి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామని అధికారులకు ఎమ్మెల్యే అనంత సూచించారు. సమీక్ష సమావేశంలో ఈఈ రమేష్‌తోపాటు ఏఈలు అధికారులు పాల్గొన్నారు.

# సోలార్‌కిచ్చే భూములకు చట్టబద్ధమైన రక్షణ ఇవ్వాలి

**- కంపెనీలకు వచ్చే ఆదాయం ఏడాదికి రూ.l.50 కోట్లు - రైతుకిచ్చేది ఏడాదికి రూ.30వేలా..?**

**- నెలకు రూ.30వేలు లీజు ఇవ్వాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు - ఆదాని సోలార్ ఎనర్జీ వరమా..? శాపమా..? సదస్సు**



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో**

గాలి, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం రైతుల నుంచి లీజు పేరుతో తీసుకుంటున్న భూములకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అదే విధంగా లీజు ఏడాదికి కాకుండా నెలనెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న సోలార్, విండ్ పవర్ వరమా..? శాపమా..? అన్న అంశంపై అనంతపురం నగరంలో ఎన్జీఓ హోంలో సిపిఎం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయలసీమ ప్రాంతంలో ఏడాదిలో 300 రోజుల వరకు ఎండ బాగా ఉండటమే కాకుండా ఎత్తైన ప్రాంతం కావడంతో విద్యుత్ ఉత్పత్తికి అనువైన ప్రాంతమని చెప్పారు. అందుకే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సౌర గాలి విద్యుత్ కేంద్రాల ఏర్పాటు జరుగుతోందన్నారు. అయితే ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల కోసమని సేకరిస్తున్న భూమి గతంలో లాగా కాకుండా లీజు పద్ధతిలో పెద్ద పెద్ద కంపెనీలకు కట్టబెట్టడం జరుగుతోందన్నారు. ఏడాదికి రూ.30వేలు మాత్రమే రైతులకు లీజు ఇస్తున్నారన్నారు. ఇది కేవలం ఒప్పందం ద్వారానే జరుగుతోందని చెప్పారు. ఏదైనా సమస్య వచ్చి లీజు చెల్లించకపోతే రైతు అడగటానికి వీల్లేకుండా ఉన్నందున చట్టబద్ధమైన రక్షణను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఒక్క మెగావాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఐదు ఎకరాల విస్తీర్ణం అవసరమవుతుందని చెప్పారు. దీని ద్వారా 20వేల నుంచి 25వేల యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దీని వల్ల కంపెనీకి నెలకు ఆరేడు లక్షల ఆదాయం ఉంటుందని కంపెనీలు చూసి ఆడిటర్స్ చెబుతున్న లెక్కలని తెలిపారు. దీని ద్వారా ఏడాదికి ఒకటిన్నర కోటి రూపాయల వరకు ఆదాయం సమకూరుతోందన్నారు. అయితే రైతుకు ఎకరానికి లీజు కింద ఏడాది మొత్తానికి ఇసుత్నుది కేవలం రూ.30వేలు మాత్రమేనని చెప్పారు. ఇది సరైంది కాదని నెలకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరముందని తెలిపారు. యూనిట్‌కు రూ.1.99 అయితే సరిపోతుందని సెకీ సంస్థ చెబుతోందని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు చేసుకున్న ఒప్పందాల ప్రకారం ఆదాని సంస్థకు చెల్లిస్తున్నది రూ.2.49 అని వివరించారు. ఈ ధరకే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు విద్యుత్‌నివ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలకు రూ.7లకుపైగా యూనిట్‌కు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికితోడు ట్రూ అఫ్ పేరుతో అదనపు బాదుడు వేస్తుండటంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడుతూన్నాయని చెప్పారు. వీటికి రూ.2.49తోనే విద్యుత్‌ను అందివ్వాలని డిమాండ్ చేశారు. అదే విధ:గా కాలానుగుణంగా విద్యుత్ ధరలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సమీక్షించి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అంశాలపై రైతుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన కల్పించి పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద ఎత్తున పవన, గాలి విద్యుత్‌ప్లాంట్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. ఇప్పుడు ఇస్తున్న లీజు ఏ మాత్రం సరిపోదని, దీన్ని పెంచే విధంగా ఒత్తిడి పెంచాల్సిన అవసరముందన్నారు. జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 3.16 లక్షల ఎకరాల భూములను సోలార్‌ప్లాంట్ల ఏర్పాటు కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున భూములను ఆదాని వంటి కంపెనీలకు ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయన్నారు. త ద్వారా ఉపాధి కోల్పోతున్న వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో గ్రామాలకు గ్రామాలే సోలార్ పరిశ్రమల కిందపోతున్నాయన్నారు. అయితే ఆ ప్లాంట్లలో లభిస్తున్న ఉపాధి ఏమి ఉండటం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రి, ఓ.నల్లప్ప, బి.శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసు వెనక్కి తీసుకోవాలని వార్డెన్‌పై ఒత్తిడి..!

**- ఓ ఏఎస్‌డబ్ల్యూవో, ఓ వార్డెన్ల సంఘం నాయకుడి ద్వారా ఒత్తిడి**

**- నేడు వాయిదా ఉండటంతో ఓ అధికారిలో లో మొదలైన టెన్షన్**

**- ఇదీ అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలోని ఓ అధికారి తీరు**





సాంఘిక సంక్షేమ జిల్లా కార్యాలయం (ఫైల్)

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

**అర్హత ఉన్నప్పటికీ బదిలీ కౌన్సిలింగ్‌లో తనకు అన్యాయం జరిగిందని బాధిత మహిళా వార్డెన్ కోర్టును ఆశ్రయించింది. అయితే ఆ కోర్టు కేసు వెనక్కి తీసుకోవాలని బాధిత వార్డెన్‌పై ఆ శాఖలోని ఓ అధికారి ఏఎస్‌డబ్ల్యూవో, ఓ వార్డెన్ల సంఘం నాయకుడి ద్వారా ఒత్తిడి చేసినట్లు విశ్వసనీయ సమాచారం.**

ఉమ్మడి అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలోని హాస్టల్ వార్డెన్లకు గత ఎడాది జూన్ 28న పెన్నార్ భవన్‌లోని సిపివో ఆఫీస్‌లో కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించారు. సీనియార్టీ జాబితాలో ముందు వరుసలో ఉన్న అనంతపురంలోని గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ ఆర్.రాజేశ్వరి ఏపిజీఈఏ లెటర్ ద్వారా అదే హాస్టల్లోనే కొనసాగేందుకు కౌన్సిలింగ్‌లో ఆప్షన్ ఇచ్చింది. అప్పుడు ఆమె సంతకం కూడా చేసింది. అయితే ఆమె రిటెన్షన్ ఇచ్చిన హాస్టల్‌కు ఈమె కంటే సీనియార్టీ జాబితాలో వెనుక ఉన్న అప్పటి ధర్మవరం ఎస్సీ హాస్టల్ వార్డెన్‌కి డిప్యూటీ డైరెక్టర్ కలెక్టర్ పేరుతో పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. రిటెన్షన్ ఆప్షన్ ఇచ్చిన బాధిత మహిళా వార్డెన్‌ను మాత్రం ఉరవకొండకు బదిలీ చేయడం జరిగింది. ఈ బదిలీ కౌన్సిలింగ్‌లో తనకు తమ శాఖ డప్యూటీ డైరెక్టర్ అన్యాయం చేశారని బాధిత మహిళా వార్డెన్ జిల్లా కలెక్టర్‌ను పలు మార్లు కలిసి ఫిర్యాదు చేసింది. అయితే ఆమెకు న్యాయం జరగకపోవడంతో కోర్టును ఆశ్రయించింది. బాధిత మహిళా వార్డెన్‌ను అనంతపురం ఎస్సీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లోనే కొనసాగించాలని కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఈ విషయం ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్ ముందుగానే తెలుసుకుని ప్రస్తుతం అనంతపురం ఎస్సీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్‌తో ఆ బాధిత మహిళా వార్డెన్‌కు అనుకూలంగా వచ్చిన కోర్టు తీర్పుపై కోర్టులో కేసు వేయించడంతో ఆ తీర్పును కోర్టు తాత్కాలికంగా నిలుపుదల చేసింది. ఆ కేసుకి సంబంధించి ఈ నెల 8న వాయిదా వుంది. అయితే కోర్టు తీర్పు బాధిత మహిళా వార్డెన్ అయిని రాజేశ్వరికి అనుకూలంగా ఏమైనా వస్తుందెమోనని ఆ శాఖలోని ఓ అధికారి గత కొన్ని రోజులుగా ఆందోళనకు గురవుతున్నట్లు తెలిసింది. ఆ కేసు వెనక్కి తీసుకోమని బాధిత మహిళా వార్డెన్‌కు చెప్పాలని ఓ ఏఎస్‌డబ్ల్యూవో, ఓ వార్డెన్ల సంఘం నాయకుడికి ఆ అధికారి స్వయంగా చెప్పినట్లు సమాచారం. దీంతో ఓ ఏఎస్‌డబ్ల్యూవో రాజీకి ప్రయత్నం చేయగా....తాను ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని, అయితే కేసు మాత్రం వెనక్కి తీసుకోనని తేల్చి చెప్పినట్లు సమాచారం. అంతే కాకుండా బాధిత మహిళా వార్డెన్‌కు బదిలీ కౌన్సలింగ్‌లో న్యాయం చేయకపోగా...పైగా ఆ వార్డెనే తనను అరాస్‌మెంట్ చేస్తుందని ఆ అధికారి స్వయంగా తన అధికారిక ఏఎస్‌డబ్ల్యూవో-వార్డెన్ల వాట్సాఫ్ గ్రూప్‌లో ఇటీవల మిస్సెస్ పెట్టడం జరిగింది. అంతే కాకుండా ఆ వార్డెన్ డ్యూటీకి సరిగ్గా వస్తుందా? లేదా? అని తనకు ప్రతి రోజు చెప్పాలని కూడా ఓ ఏఎస్‌డబ్ల్యూవోకు చెప్పినట్లు సమాచారం. దీనిని బట్టి చూస్తే కేసు వెనక్కి తీసుకోవాలని ఆ బాధిత మహిళా వార్డెన్‌పై ఆ శాఖ అధికారి ఏ స్థాయిలో ఒత్తిడి చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే కోర్టు తీర్పు ఏవిధంగా వస్తుందోనని ఆ శాఖలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. దీనిపై వివరణ అడిగేందుకు ఆ అధికారికి వార్త విలేఖరి మంగళవారం సాయంత్రం 4:25 గంటలకు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

# నేడు చిరుహాసిని హోండా షోరూం ప్రారంభం

**న - కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి.**

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి07ప్రభాతవార్త:**



బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డిల కుమారై అయిన బోనగిరి చిరుహాసిని పేరుతో గోరంట్ల మండల కేంద్రంలోని డోర్ నెంబర్ 3/637 చిత్రావతి బిడ్జి పక్కన అరుణరెడ్డి కాంప్టెక్స్‌లో సెల్ నెంబర్ 9121212008/ 9121212409 ఈ నెల 8న చిరుహాసిని హోండా షోరూంను ప్రారంభించడం జరుగుతుందని కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో బంధువులు, మిత్రులు, రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొన్ని చిరుహాసిని హోండా షోరూం ప్రారంభోత్సవంను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని సామాన్య ప్రజలందరికి సరసమైన ధరలతో ఉండే విధంగా చిరుహాసిని హోండా షోరూంలో బైకులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.




## విద్యాశాఖ పథకాల అమలుపై ఎంఇఓలతో ఇన్‌చార్జ్ డిఇఓ సమావేశం



ఎంఇఓలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి దృశ్యం

కొత్తచెరువు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాలోని 32 మండలాలకు సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులతో మంగళవారం కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అసిస్టెంట్ డైరెక్టర్లు నాగరాజు,రామకృష్ణ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారులు, ఎంఇఒలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ, విద్యాశాఖ చేపడుతున్న పలు పథకాల గురించి క్షేత్ర స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు చేపట్టవలసిన చర్యల గురించి ఆమె వివరించారు. అలాగే యుడిఎస్ ప్లస్ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి పరిశీలకులైన అసిస్టెంట్ డైరెక్టర్ వినయ్‌మోహన్ పాల్గొని ప్రీప్రైమరీ స్కూల్స్‌లోని విద్యార్థినీ విద్యార్థులకు యు.డైస్కో ఎన్‌రోల్ చేయవలసిందిగా సూచించారు.

## చిత్రావతి నదిలో చెత్త తొలగించిన తెదేపా నాయకులు

పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



వ్యర్థాలను శుభ్రం చేస్తున్న సామకోటి ఆదినారాయణ

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని చిత్రావతి నది తీరం వెంబడి ఉన్న చెత్తా చెదారాన్ని జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు తొలగించారు. గతంలో నదీ పరివాహక ప్రాంతంలో వ్యర్థ పదార్థాలు, డ్రైనేజీ వంటి సమస్యలు తలెత్తిన విషయాన్ని అధికారులకు ఎన్నిమార్లు తెలియజేసినా పట్టించుకోకపోవడంతో తామే స్వయంగా ఈ పనికి పూనుకున్నట్లు తెలియజేశారు. భగవాన్ సత్యసాయి బాబా నడియాడిన ఈ పవిత్ర ప్రాంతం అపరిశుభ్రంగా మారడం ఇష్టం లేక తన మిత్రబృందంతో చిత్రావతి నది ఒడ్డున ఉన్నటువంటి కలుషిత ప్లాస్టిక్ బాటిళ్ళు, ప్లాస్టిక్ పేపర్లు, వర్థ పదార్థాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మినేని కేశవనాయుడు, మాదినేని మురళీ, హనుమంత్, వెంకటరాముడు, గందోడి రామకృష్ణ, సుధాకర్, రామచంద్ర తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవం

అగళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం

మండల పరిధిలోని దాసే గౌడన పల్లి గ్రామంలో కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవం, జాతర ఘనంగా జరిగింది. కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవ మూర్తులను రొళ్ల మండలం రత్నగిరి గ్రామం నుంచి మేళ తాళాలతో తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. గ్రామం నడి బొడ్డున దేవతా మూల విగ్రహాలను మామిడి అరటి తోరణాలతో పెద్ద ఎత్తున పూలతో అలంకరించారు. గ్రామం మొత్తం మహిళలు దేవికి హారతులు పట్టారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహా మంగళ హారతి అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి

రామగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మృతి చెందిన బాసినారాయణ

మండలంలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో పాముకాటుకు బాసినారాయణ (42) అనే వ్యక్తి మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. బాసినారాయణ వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తుండేవాడు. సోమవారం రాత్రి తన వ్యవసాయ పొలంలోకి మోటారు ఆన్‌చేసేందుకు వెళ్లాడు. ఆ సమయంలో కాలికి విష పురుగు కాటేసింది. అయితే ఆ రైతు దాన్ని గమనించక ఏదో పురుగు కుట్టిందే అనుకుని తోటలోనే అరగంట సేపు ఉన్నాడు. ఆ సమయానికి తల బారమై కళ్లు తిప్పినట్టు కావడతంతో ఇంటి వద్దకు వచ్చి విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతోవారు కాళ్లను పరిశీలించగా పాముకాట్లు ఉండటంతో వెంటనే అనంతపురం ఆసుపత్రికి వెళ్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకున్నారు. మృతునికి భార్య అమృత, కుమార్తె బిందుశ్రీ, కుమారులు భరత్, మణిదీప్‌లు ఉన్నారు. కాగా తల్లిదండ్రులకు మృతుడు ఒక్కకుమారుడు.

## మూత్రపిండ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సహాయం

కొత్తచెరువు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని వడ్డెర కాలనీలో నివాసముంటున్న వడ్డెర శ్రీరాములు గత కొన్ని నెలల పాటు అనారోగ్యానికి గురై మూత్రపిండ వ్యాధితో బాధపడుతుండడంతో ఆయన వైద్యం నిమిత్తం వడ్డెర సంఘం నాయకులు రూ.40 వేల ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం ఆయన స్వగృహాన్ని సందర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు దళవాయి వెంకటనారాయణ, వడ్డె సిమెంట్ పోలన్న, వడ్డె పెదమారప్ప, జరిపిటి కృష్ణమూర్తి, సత్రం కాడ వెంకటేష్, నారప్ప, పెద్దన్న, చక్రపాణి పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

## శ్రీ నెట్టికంటుని హుండీల లెక్కింపు

- ఆదాయం రూ.44,59,886లు -అన్నదానం హుండీ రూ.59,084లు,

గుంతకల్లు, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



నెట్టికంటుని హుండీ లెక్కింపు దృశ్యం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాల ఉత్తర్వుల మేరకు శ్రీస్వామి వారికి భక్తులు సమర్పించుకున్న కానుకల హుండీల లెక్కింపు మంగళవారం దేవాదాయశాఖ ప్రత్యేక అధికారి రామతులసి, ఆలయ అధికారుల సంయుక్త పర్యవేక్షణలో జరిగింది. సదరు హుండీల లెక్కింపు ముగింపుతో సాయంత్రం ఆలయ అధికారులు తెలిపిన వివరాల మేరకు శ్రీ స్వామి వారికి వివిధ హుండీల ద్వారా రూ.44,59,886ల నగదు, 1గ్రాము స్వర్ణంతో పాటు 1,490 గ్రాముల రజతం (వెండి) భక్తాదులు సమర్పించుకున్నారన్నారు. ఈక్రమంలోనే భక్తుల కానుకల రూపేణా ప్రత్యేక అన్నదానం హుండీల ద్వారా రూ.59,084లు నగదు ఆదాయం లభ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుగుణమ్మ,ఆర్‌టిసి హనుమాన్ సేవాసమితి సభ్యులు, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా కసాపురం బ్రాంచి అధికార సిబ్బంది, దేవాలయ అధికారులు, సిబ్బంది, కసాపురం పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



రికార్డులను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

పెనుకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పెనుకొండలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న సచివాలయాలను మంగళవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి సచివాలయ ఉద్యోగులకు సూచనలు చేశారు.

## కేశఖండ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

రొద్దం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

రొద్దం మండల గౌరిజుపల్లి, మారెమ్మ దేవాలయంలో మోట్రపల్లి గ్రామానికి చెందిన కురుబ మాధవ నాగలక్ష్మమ్మ కుమారుడు కేశఖండన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వైఎస్‌ఆర్‌సీపీ పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎంపిపి చంద్రశేఖర్ లు హాజరై కురుబ మాదవ, నాగలక్ష్మమ్మ ల కుమారుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు వారి బంధు మిత్రులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

అమరాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



సమీక్షా సమావేశ దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఎంపిడిఓ మునిస్వామి, ఈవోఆర్డి సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అధికారులు విధిగా ఇంటి పన్ను వసూళ్లు, జెఎస్‌ఎస్ పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై గ్రామ పంచాయతీలో నిర్వహించాల్సి న విధులపై ఆయన సమీక్షా సమావేశంలో తెలియజేశారు. ఈ నెల చివరిలోపు వందశాతం ఇంటి పన్ను, కొళాయి పన్నులను వసూలు చేయాలని ఆయన సూచించారు. . ఈ కార్యక్రమం నందు గ్రామ కార్యదర్శులు అమరాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈరన్న, హేమావతి గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్‌బాబు, బసవన్న పల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్, నిడ్రగట్ట శర్మ, కార్యదర్శి ఉషా, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని రక్షించండి

- తహశీల్దారుకు వినతిపత్రం అందించిన శెట్టిపల్లి ముస్లింలు



తహశీల్దారుకు సమస్యలు వివరిస్తున్న ముస్లింలు

పెనుకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

శెట్టిపల్లి గ్రామంలో ముస్లిం స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురవుతోందని తక్షణం చర్యలు తీసుకోవాలంటూ ఆ గ్రామానికి చెందిన ముస్లింలు వినుకొండ తహశీల్దారు స్వర్ణలతకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శెట్టిపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి స్మశాన వాటిక స్థలం ఆక్రమించి ఇంటి నిర్మాణానికి పునాది తొగుతున్నారని తెలిపారు. తక్షణం పనులను ఆపి స్మశానం దురక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలంటూ తహశీల్దారుకి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, బాషాబాబు, రజాక్, కుళ్లాయప్ప, మహ్మద్, షాషావలి, రసూల్, అమీర్ బాషా, మహ్మద్ రఫి, సిద్దయ్య రజాక్, ఇమాముల్లా, మాబుసాబ్, బాబయ్య, వాహబ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుమణి సోలార్ పార్కును సందర్శించిన జి-20 దేశాల ప్రతినిధులు



జి 20 దేశాల ప్రతినిధులు

పావగడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆసియా ఖండంలోనే అతి పెద్ద సోలార్ పార్కుగా పేరుగాంచిన పావగడ నియోజకవర్గంలోని తిరుమణి సోలార్‌పార్కును మంగళవారం జి20 దేశాల ప్రతినిధులు సందర్శించారు. బెంగుళూరు నుంచి రోడ్డు మార్గం ద్వారా మడకశిర మీదుగా 12 గంటల 30 నిమిషాలకు తిరుమణి సోలార్ కెఎస్‌పిడిసిఎల్ కార్యాలయానికి చేరుకున్నారు. సెమినార్ హాల్‌లో జరిగిన డెమో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సోలార్‌ప్లాంట్‌ను సందర్శించారు. మూడు గంటల 45 నిమిషాలకు వెను తిరిగి వెళ్లారు. వీరి వెంట సోలార్ పార్క్ సీఈఓ ఎన్.అమర్‌నాథ్, తుంకూరు జిల్లా కలెక్టర్ పాటిల్, ఎస్పీ రాహుల్‌కుమార్, సీఈఓ విద్యాకుమార్; తహశీల్దారు వరదరాజులు, ఈఓ శివరాజయ్య వివిధ శాఖల అధికారులు ఉన్నారు. ఆంధ్ర కర్ణాటక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఉప్పు ప్రాధాన్యతను వివరించిన డాక్టర్ శివానంద



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శివానంద

అగళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఆశా డే సమావేశానికి డాక్టర్ శివానంద అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి మండలంలోని ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ.. ఉప్పును అందరూ నిర్లక్ష్యం చేస్తారని ఐయోడిన్ ఉప్పు వాడకం గురించి ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల కలిగే అనర్థాలు. వాటి నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం ఎ-విటమిన్ ప్రాధాన్యత, అది ఎందులో దొరుకుతుందన్న దానిపై అవగాహన కల్పించారు. ఆశావర్కర్లు గ్రామాల్లోకి వెళ్లి గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. పౌష్టికాహారం గురించి తెలియజేశారు.

## భార్యను గొంతు నులిమి హత్య చేసిన భర్త

-ఆపై..ఆత్మహత్యగా చిత్రీకరణకు యత్నం



భర్త చేతిలో హతమైన భార్య జుబేదా, ఆసుపత్రిలో రోధిస్తున్న చిన్నారులు

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మద్యానికి బానిసై..కారు కొనేందుకు డబ్బు తేవాలని భార్యను వేధింపులకు గురిచేస్తూ..ఇచ్చిన డబ్బులు సరిపోకా చివరికి ఆమెను గొంతు నులిమి హత్య చేసి ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రభుద్దుడైన ఓ భర్త చేసిన దారుణం గుత్తిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. గుత్తి పట్టణంలో తాడిపత్రిరోడ్డులోని మారుతినగర్‌లో నివాసం వుంటూ కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఖాజాకు నంద్యాల జిల్లా డోన్ మండలం నక్కలాంపల్లి గ్రామానికి చెందిన నన్నేసాబ్ కుమార్తె జుబేదా (24)తో వివాహమైంది. వారికి సమీరా, ఆలియా, మహమ్మద్‌మైపుల్స్ ముగ్గురు సంతానం వున్నారు. ఇటీవల కాలంలో గత కొంతకాలం నుండి భార్యను డబ్బుల కోసం మానసికంగా, శారీరకంగా వేధించేవాడు. భర్త వ్యసనపరుడైనప్పటికి ఆమె నైటీలు కుడుతూ కుటుంబపోషణ భారం ఆమె వహించేది. అయితే వేధింపులు అధికం కావడంతో ఆమె తన పుట్టినింటి నుండి 20 వేల రూపాయల నగదును తెచ్చి భర్తకు ఇచ్చింది. సంతృప్తి పడని భర్త ఖాజా తనకు కారు కొనుగోలుకు లక్ష రూపాయలు కావాలని ఆమెను వేధించాడు. సోమవారం రాత్రి డబ్బు కోసం ఆమె గొంతునులిమి హత్య చేశాడు. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు విఫలయత్నం చేశాడు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన సిఐ వెంకటరామిరెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించిన పిమ్మట ఆమె తండ్రి నన్నేసాబ్ ఫిర్యాదు మేరకు భర్తపై హత్యాకేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ మృతి



సయ్యద్‌సాహెబ్ (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ పదవీవిరమణ పొందిన సయ్యద్‌సాహెబ్ (70) అనే ఇంజనీర్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అస్వస్థతకు గురైన ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## రైలు నుండి పడి యువకుడు మృతి

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రవితేజ మృతదేహం

పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కళాశాల సమీపంలో మంగళవారం రవితేజ (23) అనే యువకుడు ప్రమాదవశాత్తు రైలు నుండి కిందపడి మృతి చెందాడు. మండలంలోని గొజ్జేపల్లి గ్రామానికి చెందిన ఇతను హైదరాబాద్‌లో జిబిఎస్ సెక్యూరిటీ సంస్థలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామంలో జరగనున్న ఊరి దేవరకు స్వగ్రానికి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై జిఆర్‌పి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



మధు మృతదేహం

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని చెర్లోపల్లి కాలనీకి చెందిన మధు (24) అనే యువకుడు మంగళవారం తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాల కారణంగా అతను ఈ అఘాయిత్యానికి వడిగట్టినట్లు తెలుస్తోంది. కాగా ఇతని భార్య రెండు సంవత్సరాల నుండి వేరుగా వుంటోంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మామడూరులో వాలంటీర్ ఆత్మహత్య



వాలంటీర్ ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గుత్తి మండలం మామడూరు గ్రామంలో హర్షవర్ధన్‌రెడ్డి (24) అనే వాలంటీర్ మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తున్న ఇతనికి ఇటీవలే తల్లిదండ్రులు కన్నుమూశారు. ఆస్తి తగాదాలతో బంధువులతో నెలకొన్న మనస్పర్థల వల్ల మనస్థాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మృత్యువుతో పోరాడి ఓడిన తేజేష్‌బాబు



మృతి చెందిన తేజేష్‌బాబు. ఇన్‌సెట్‌లో తేజేష్‌బాబు (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నివశించే అరుదైన కండరాల వ్యాధితో బాధపడుతున్న పెద్దకోట్ల తేజేష్‌బాబు (28) మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు. తీవ్రమైన జ్వరం రావడంతో అస్వస్థతకు గురైన అతన్ని కుటుంబ సభ్యులు సోమవారం అనంతపురం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 8 సంవత్సరాల వయసులోనే పోలియో సోకి రెండు కాళ్లు పనిచేయకుండాపోగా పేద చేనేత కార్మికులైన తల్లిదండ్రులు నాగలక్ష్మి, నాగరాజు దంపతులు అతన్ని కంటికి రెప్పలా కాచుకోగా వారి ప్రోత్సాహంతో బీకాం కంప్యూటర్స్ పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే అతనికి అరుదైన కండరాల వ్యాధి తోడు కావడంతో గత కొన్ని నెలలుగా పడుకున్నచోటికే పరిమితమయ్యాడు. తేజేష్‌బాబు పరిస్థితిని వివరిస్తూ "సాయం అందించండి ప్లీజ్..!" అన్న శీర్షికన 'వార్త'లో గత ఏడాది నవంబర్ 21న ప్రత్యేక కథనం వెలువడటంతో పలువురు ఆర్థిక సాయం అందించారు. ఒక్కగానొక్క కొడుకు మృతితో తల్లిదండ్రులు బోరున విలపించడం అందరినీ కలిచివేసింది. కాగా తేజేష్‌బాబు మృతిపట్ల దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు వడ్డే నాగేంద్ర సంతాపం తెలిపారు.

**ఆర్థిక సాయం అందించిన యువనేత వై.ప్రణయ్‌రెడ్డి:**

తేజేష్‌బాబు మరణవార్త తెలియగానే యువనేత వై.ప్రణయ్‌రెడ్డి అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. మృతుని ఇంటికి వెళ్లిన పార్టీ నాయకులు మృతుని తండ్రి నాగరాజుకు ఆర్థిక సాయం అందించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వడ్ల సలీం, బ్యాళ్ల ప్రసాద్, రఫీక్, పామిడి జాకీర్, అయ్యార్ దాదు, శర్మాస్, రఫీక్, ఆంజనేయులు, గోపి, వెంకటేశులు, రామచంద్ర, నరసింహులు, హరి, రాము, శ్రీరాములు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి మృతి

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గుత్తి శివారు ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూల్‌లో చికిత్స పొందుతున్న రాణాప్రతాప్ (28) అనే యువకుడు మంగళవారం మృతి చెందాడు. కర్నూల్ జిల్లా దొనిగొండ్ల గ్రామానికి చెందిన ఇతను తొండపాడు తిరుణాలకు తన మిత్రుడు హరీష్‌తో కలిసి వెళ్లి తిరిగి వస్తుండగా సోమవారం కొత్తపేట వద్ద బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొంది. ఈ సంఘటనలో హరీష్‌నాయుడు చికిత్స పొందుతుండగా రాణాప్రతాప్ మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కూరగాయల మార్కెట్ వేలంపాట 10వ తేదీకి వాయిదా

- మటన్‌మార్కెట్ 5.65 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్న లోక్‌నాథ్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

నగరంలో దినసరి కూరగాయల మార్కెట్ రుసుం వసూలు వేలంపాట ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసారు స్థానిక నగరపాలక సంస్థలోని రెవిన్యూ విభాగంలో నగర కమిషనర్ భాగ్యలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కూరగాయల మార్కెట్, మటన్ మార్కెట్, చేపల మార్కెట్‌కు సంబంధించి దినసరి రుసుం వసూళ్లు చేసుకోవడానికి 2023-24 సంవత్సరానికి గాను వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో కూరగాయల మార్కెట్ గురించి ఇరువురు వ్యక్తులు పాల్గొనగా వేలంపాట ప్రారంభం నుంచి అధికారుల అంచనాకు అందుబాటులోకి రాకపోవడంతో 10వ తేదీకి వాయిదా వేశారు. అనంతరం మటన్, చేపల మార్కెట్‌ల రుసుం వసూలుకు వేలం పాట నిర్వహించగా ఈ పాటలో 9మంది పాల్గొనగా లోక్‌నాథ్‌రెడ్డి అనే వ్యక్తి అత్యధికంగా 5.65 లక్షలకు వేలంపాటను దక్కించుకున్నాడు. ఈయన వచ్చే ఏడాది మార్చి ఆఖరు వరకు రుసుం వసూలు చేసుకోవడానికి నిబంధనల ప్రకారం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వేలం పాటలో సూపరింటెండెంట్ వేణుగోపాల్‌రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్ సతీష్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిటిపికి నీళ్లు తీసుకువచ్చే పథకానికి మంగళం పాడిన మంత్రి

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం ధ్వజం



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు నీళ్లు, బిటిపి ప్రాజెక్టుకు, కుందుర్పి బ్రాంచ్ కనాల్‌కు నీళ్లు తీసుకువచ్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వంలో 961 కోట్ల రూపాయలు మంజూరు చేయించి, కాలువకు అవసరమైన భూమి సేకరించడంతోపాటు కాలువ పనులు చేపట్టి 50 శాతం పనులు పూర్తి చేసినా, మంత్రి మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు ఏళ్ల అవుతున్నా, మీరు మంత్రి అయినా పనులు ప్రారంభించకపోవడం శోచనీయం అన్నారు. పనులు చేస్తే మాకు పేరు వస్తుందనా..? లేక మీకు కమిషన్లు అందక ఆపేశారా..? చెప్పాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం బైరవానితిప్ప, పోలేపల్లి గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నం హాజరయ్యారు. ఈయనతోపాటు కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నం మాట్లాడుతూ.. ఉన్న పథకాలను కొనసాగించకుండా తెలుగు దేశం ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందని వాటిని పక్కన పెట్టారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మంత్రి ఉండగా అభివృద్ధి జరగదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ ఎంపిపి రాయలశ్రీనివాసులు, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, కంబదూరు మండల పార్టీ అధ్యక్షులు కురుబ శివన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షులు దండా వెంకటేషులు, విరుపాక్షిరెడ్డి, రాజశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు గాజుల శ్రీరాములు, తిమ్మప్ప చౌదరి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ కోఆప్షన్ మెంబర్ తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్‌నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ముప్పలకుంట చిత్తప్ప, మాజీ ఎంపిటిసి లింగన్న, మల్లిపల్లి నారాయణ, పాలబండ్ల రామన్న, కొత్తూరు నాగన్న, బాగేపల్లి రాజు, శాంతప్ప, వి.తిప్పేస్వామి, బి.తిప్పేస్వామి, పద్మనాభ, ఈరన్న, వి.జయరాములు, బాగోదప్ప, వెంకటేషులు, రామాంజినేయులు, కన్నెపల్లి రామాంజినేయులు, వి.తిప్పేస్వామి, వన్నూరుస్వామి, మంజునాథ, మాజీ ఎంపిటిసి మంజునాథ, మహన్తేష్, మహాత్మా, మంజన్న, పరమేష్, లింగన్న, నాగన్న, నాగేంద్ర, ప్రకాష్, హనుమంతరాయ, రాజన్న, చంద్రన్న పాల్గొన్నారు.

## టిడిపినేత ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కంబదూరు మండలం కురాకుల పల్లి గ్రామానికి చెందిన పాతన్నకు వైద్యఖర్చుల నిమిత్తం టీడీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలు కోవాలని సూచించారు.

## డిఎంఎస్ ఆరోపణ సమంజసం కాదు

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



విలేకర్లతో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ పాఠశాల వద్ద మంగళవారం కణేకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిఐటియు యూనియన్ అధ్యక్షురాలు పార్వతి, లావణ్య విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ.. డిఎంఎస్ యూనియన్ వారు సిఐటియు యూనియన్ వారు అందరూ అంగన్‌వాడీ టీచర్ల వద్ద వసూలు చేస్తున్నారని కొంత మందికి ప్రమోషన్లు ఇప్పిస్తామని ఆరోపించారు. ఈ ఆరోపణ నిరాధారమైనదని వారు ఖండించారు. నిజ నిర్ధారణ చేయండని సవాలు విసిరారు. వ్యక్తిగత పేర్లపై ఆరోపించిన వారిపై చట్టపరంగా కోర్టును ఆశ్రయిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ఎమ్మెల్యే వై.భీమిరెడ్డి విగ్రహావిష్కరణ విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

-శాసన మండలి సభ్యులు వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గుంతకల్లులో సోమవారం జరిగిన దివంగత మాజీ ఎమ్మెల్యే యల్లారెడ్డిగారి భీమిరెడ్డి శిలా విగ్రహ అవిష్కరణకు తరలివచ్చి జయప్రదం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలని ఆయన తనయుడు, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మంగళవారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ఆహ్వానం మేరకు వచ్చేసిన రాష్ట్ర మంత్రులు, అనంతపురం, కర్నూల్ జిల్లాల ఎంపీలు, శాసన, శాసన మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గుంతకల్లు, ఉరవకొండ, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల ప్రజలు, వైసీపీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## అప్పర్ భద్రాకు నిధులు కేటాయించడంపై 8న సెమినార్

### - అదానీ మోదీలలో పాయికారి ఒప్పందంపై 10న జిల్లా వ్యాప్తంగా బ్యాంకుల వద్ద నిరసనలు - సాగునీటి ప్రాజెక్టులపై 13 నుంచి 24 గంటల వరకు తుంగభద్ర నుంచి టూర్ ప్రోగ్రామ్ - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో

అప్పర్ భద్రా ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం అప్రజాస్వామికమని సిపిఐ జిల్లా కార్దయర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. ఎగువ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయి ంచడం కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలకు పాతరేయడమేనని మండి పడ్డారు. ప్రధాని నరేంద్రమోదీ కేంద్ర పాలిత ప్రాతాలకు మాత్రమే నిధులు పుష్కలం గా కేటాయించడం జరుగుతోందని రాజ్యాంగ బద్దంగా కేంద్రం వ్యవహరిం చడం లేదని అసహనం వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలో లేని ప్రాంతాలపై కేంద్ర పాలకులు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఈ అంశంపై సీపీఐ అనుబంధం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న జడ్పి సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సెమినార్‌కు సాగు నీటి విశ్లేషకులు లక్ష్మినారాయణ, ప్రజా పద్దుల కమిటీ చైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గఫూర్, సిపిఐ రాష్ట్ర కార్దయర్శి వర్గ సభ్యులు జగదీష్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలి పారు. రైతు, వ్యవసాయ, కార్మిక సంఘా లు, ప్రజలందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. అమెరికా పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్ బర్గ్ అదానీ వ్యవహారం పై ఆరోపించిన తక్షణమే ఆయనకు చెందిన వన్ని డొల్ల కంపెనీలుగా తేలిందని మం డి పడ్డారు. షేర్ మార్కెట్ పడిపోవడంతో అదానీ, మోదీల బండారం బట్టబయలైందని దేశంలోని పేరుగల బ్యాంకులు, ఇన్సు రెన్స్ కంపెనీల న్ని దివాళా స్థితికి చేరాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎల్ఐసి 18వేల కోట్లు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం వేలాది కోట్ల రూపాయలు నష్టపో యిందని విచారం వ్యక్తం చేశారు. ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల కేంద్రాల్లో బ్యాంకుల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జాఫర్ అన్నారు. ఈ నెల 13 నుంచి 24 వరకు తుంగభద్ర నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేతృత్వంలో పర్యటన కార్యక్రమం ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వా మి, జిల్లా క ఆర్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, నారాయణస్వామి, లింగమయ్య, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

## అభివృద్ధి, సంక్షేమానికి ప్రతమ ప్రాధాన్యం

### - ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రం రాప్తాడు మండల అభివృద్ధి సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి అన్నారు. రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వ సభ్య సమావేశాన్ని ఎంపిపి అధ్యక్షతన నిర్వహి ంచగా జడ్పిటిసి పసుపుల హేమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ.. వేసవి కాలంలో తాగునీటి సమస్య తీర్చడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జల జీవన్ మిషన్ పథకం కింద మండలంలో ఇప్పటి వరకు ఐదు గ్రామాల్లో పూర్తయ్యాయని మిగతావి త్వరితగతిన పూర్తి చేసి గ్రామాల్లోని ప్రతి ఇంటికీ శుద్ధ జలం అందజే స్తామన్నారు. ఇందు కోసం రూ.2.14 కోట్ల నిధులకు టెండర్లు ఖరారయ్యా యన్నారు. ఉగాది నాటికి నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా గృహ నిర్మాణాలు పూర్తయ్యే చర్యలు చేపడుతామన్నారు. అదే విధంగా మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కడా అన్యాక్రా ంతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడుతామన్నారు. ఇంటి స్థలం ఉండి కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో పొసెషన్ సర్టిఫికెట్లు నిబంధనలకు అనుగుణంగా మంజూరు చేయమన్నారు. గ్రామాల్లో అడిగిన త్రపి కూలీకి ఉపాధిహామీ పథకం కింద పనులు కల్పిస్తామన్నారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపడుతామన్నారు. రైతులు పండ్లతోటలు సాగు చేసేందు కు ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. చెరువుల కింద గతంలో ఉన్న కాలువలు ఆక్రమణలకు గురి కాకుండా చూస్తామన్నారు. విద్య, వైద్య, వ్యవసాయానికి పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాల్మన్, అడ్మినిస్ట్రే టివ్ ఆఫీసర్ రత్నబాయి, వైస్ ఎంపిపి వరలక్ష్మి, రామాంజి, అగ్రిబోర్డు చైర్మన్ కేశవరెడ్డి, మండలాధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయి తీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

## త్యాగశీలి మాతృమూర్తి రమాబాయి సేవలు మరువలేనివి

### - 125వ జయంతి వేడుకల్లో సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

.త్యాగశీలి మాతృమూర్తి గొప్ప సేవకురాలు రమాబాయిని ఎప్పటికీ మర్చిపోలేమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి కొనియాడారు. మంగళవారం నగరంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు రమాబాయి 125వ జయంతి వేడుకలను కేకు కోసి ఎస్సీ, ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. మహాసాధ్వి రమాబాయి 1897 మహారాష్ట్ర ధాబోల్ సమీపంలోని వణంది గ్రామంలో 1898 ఫిబ్రవరి 7న జన్మించారన్నారు. రమాబాయికి 5గురు కుమారులు వీరిని పోషించడానికి ఎంతో శ్రమించారు. చివరికి రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం కారణంగా మరణించడం చాలా బాధాకర మన్నారు. అయినప్పటికీ సుగుణ శీలి రమాభాయి భర్త బాబాసాహెబ్ అంబే ద్కర్ అడ్డు చెప్పకుండా ఆయన ఆలోచన అడుగు జాడల్లో నడిచిందన్నారు. అంబేద్కర్ ఉన్నత విద్య కోసం లండన్ వెళితే పేద పిడకలు అమ్మితే వచ్చిన సొమ్ము తాను ఉపవాసముంటూ పంచిన గొప్ప త్యాగమూర్తి రమాబాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు కావేటి ఉమా మహేశ్వరి, మాదిగ హక్కుల పోరాట సమితి- బండమీదపల్లి సంజీవులు, పిడి ఎస్‌యూ బండారు శంకర్, పిహెచ్‌పి ఎస్ మన్నె పాకుల మాధవ్, మహిళ నాయకులు శాంతమ్మ, ముత్యాలమ్మ, రేకలకుంట రామాంజినేయులు, వరి కూటి కాటమయ్య, మడుగు పల్లి లక్ష్మి నారాయణ, శివయ్య, జాకోబ్, రామకృష్ణ, ప్రతాప్, గణేష్‌నాయక్, ఏసురాజు, రామ చంద్ర తదితరులు పాల్గొన్నారు.


రమాబాయి చిత్రపటాన్ని చూపుతున్న దృశ్యం

## సామాన్యులకు అందుబాటులో ఆధునిక వైద్యం జగనన్న లక్ష్యం

### - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాన్యులకు అందుబాటులో ఆధునిక వైద్యం తీసుకొచ్చారని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో కమ్యునిటీ హెల్త్ సెంటర్‌కు సూపరింటెండెంట్‌గా కొత్తగా నియమితులైన డా.రమణానాయక్ ఆయనను కలిసి పూల బొకేను అందిం చారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ.. నాడునేడు ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిరాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చారని ప్రతి ఇంటికీ డాక్టర్ కార్యక్రమంతో ఇంటింటికీ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా పేద ప్రజలకి ఆధునిక సేవలు అందించేందుకు సిహెచ్‌సి సెంటర్‌ను మరింత విస్తరణ చేసి త్వరలోనే నూతన గదులను, ఆధునిక సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణా నాయక్ మాట్లాడుతూ.. మూడు నెలల కాలంలోనే 100 ట్యూబెక్టమీ ఆపరేషన్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొల్లారెడ్డి, డాక్టర్ శివశంకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


బొమ్మనశ్రీరామిరెడ్డికి పూల బొకేను అందిస్తున్న డాక్టర్ రమణానాయక్

## వ్యవసాయ మెలుకువలను పాటిస్తూ అధిక దిగుబడులను సాదించండి

### - రభీ ఈ-పంట సూపర్‌చెక్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జేడిప చంద్రానాయక్

పామిడి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

పంటల సాగులో వ్యవసాయ మెలుకువలను పాటిస్తూ అధిక దిగుబడులను సాధించాలని జేడిఏ చంద్రానాయక్ రైతులకు పిలుపుని చ్చారు. మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర ఆద్వర్యంలో మంగళవారం ఖాదర్‌పేట, అనుంపల్లి, ఖాధర్‌పేట రైతుల పొలాల్లో జరుగుచున్న ఈ-పంట నమోదు సూపర్‌చెక్ కార్యక్రమాన్ని జేడిఏ చంద్రానాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు.

ఆర్బీకేల ద్వార ఎరువులు, సబ్సీడి పత్తి విత్తనాలు, డ్రిప్ పరికరాలను రైతుల కు అందజేయటం జరుతుందని తెలిపారు. ఖాధర్‌పేట గ్రామానికి చెందిన రైతుల రాజేశ్వర్‌రెడ్డి, జయరామిరెడ్డి, అనిత, ఇంద్రాణి పోలాల్లో సాగుచేసిన వేరుశెనగ పంటను పరిశీలించి పంట దిగు బడికి తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించిన జేడిఏ చంద్రానాయక్ రైతుల ందరికీ ఈకేవైసీ చేస్తూ ఈ-క్రాఫ్ బుకింగ్ చేయాలని రైతు భరోసా కేంద్రం సిబ్బం దిని ఆదేశించారు. అనుంపల్లి గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి వరి పంటను పరిశీలించి గ్రామంలోని రైతు లకు సిసిఆర్‌సి కార్డులపై అవగాహణ కల్పించిన ఆయన కార్డులను పంపిణీ చేసి కౌలు రైతులు కార్డు లపై లోను తీసుకునేలా చర్యలు చేపట్టాలని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, వైస్ ఎంపీపీ కాయల మహేష్, అనుం పల్లి సర్పంచు నారాయణస్వామి, ఏఈ ఓలు శ్రీనివాసరావు, శివరాజ్, విఎస్ఏ నారాయణస్వామి, విఏఏ గీతావాణి, గ్రామస్థులు బయపురెడ్డి, దామోద ర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వాలం టరీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఈ-పంట నమోదు సూపర్‌చెక్‌ను తనిఖీ చేస్తున్న జేడిప చంద్రానాయక్


రైతేలకు సిసిఆర్‌సి కార్డులను అందజేస్తున్న జేడిప చంద్రానాయక్

## దుండగుల దుశ్చర్య

### - రామగిరి మండలం కలికివాండ్లపల్లి 1000 జామచెట్లకు నిప్పు పెట్టిన దుండగులు - మంటల్లో డ్రిప్ మొత్తం కాలి బూడిదైన వైనం - మూడు లక్షల రూపాయల దాకా నష్టం.. ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో

రామగిరి మండలం కలిగివాండ్లపల్లి గ్రామంలో ఓ రైతు పొలంలో దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. యువరైతు శెట్టిపల్లి రవీంద్రరెడ్డికి చెందిన సుమారు 1000 జామ చెట్లకు నిప్పు పెట్టారు. ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే ఉద్దేశ పూర్వకంగానే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. రవీంద్రారెడ్డి ఐదు ఎకరాల పొలంలో మూడేళ్ల కిందట 3000 జామ చెట్లను సాగు చేశాడు. డ్రిప్పు సౌకర్యం కల్పించాడు. జామచెట్లు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సోమవారం సాయంత్రం తోటలోని గడ్డికి నిప్పు పెట్టారు. మంట తీవ్రతకు 1000 జామ చెట్లతోపాటు డ్రిప్ మొత్తం కాలి బూడిదైంది. సమాచారం అం దుకున్న రైతు, గ్రామస్తులు అక్కడికి చేరుకునేలోపు మొత్తం కాలిపోయింది. దాదాపు 3 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు. ప్రభుత్వం స్పం దించే ఆదుకోవాలని కోరుతున్నాడు.



కాలి బూడిదైన జామ చెట్లు

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

### - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు (బుధవారం) జరగనున్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ బుధవారం ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమా వేశం జరుగునని, కావున ఈ కార్యక్రమానికి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రాదేశిక నియోజ కవర్గ సభ్యులు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల కోఆప్షన్ మెంబర్లు, మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శిలు, వివిధ శాఖలకు చెందిన వారు అందరూ హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయా అధికారులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలను వెంట తీసుకుని రావాలన్నారు.


ఎంపిడిఓ నిర్మలాకుమారి

## ప్రత్యేక ఆధార్‌క్యాంపులు ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా మంగళవారం నుంచి 15వ తేది వరకు గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలా కుమారి పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని సలకం చెరువు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఆధార్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక ఆధార్‌క్యాంపులో ఆధార్‌కు మొబైల్ నెంబర్ లింక్, ఆధార్‌కి ఈ మెయిల్ లింక్, బయోమెట్రిక్ అప్‌డేట్, పేరు మార్పు, డేటాఫ్‌బర్త్ మార్పు, జెండర్ మార్పు, ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్, చిరునామా మార్పు, కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్‌డౌన్‌లోడ్ తదితర సేవలు అందిస్తున్నట్లు కచ్చితంగా ప్రూఫ్‌తో హాజరు కావాలన్నారు.


ఆధార్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

## బాస్కెట్‌బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

స్థానిక వెంకటేశ్వరనగర్‌లో ఉన్న ప్రిన్స్ ఆఫ్ పీస్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న కనం, సంజయ్‌రెడ్డి అనే విద్యార్థి బాస్కెట్ బాల్ (అండర్-14) విభాగంలో జాతీయ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. 3/2/23 నుంచి 5/2/23 వరకు ఏలూరు జిల్లాలో నూజివీడులో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెడ్‌బాల్ అండ్-14 విభాగంలో కనం, సంజయ్‌రెడ్డి మన జిల్లా తరుపున పాల్గొని మన జిల్లాను మూడవ స్థానంలో నిలపడం జరిగింది. అందుకు గాను ఈ అబ్బాయిని జాతీ య జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజ మన్యం, సిబ్బంది కలిసి ఈ అబ్బాయిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కనం రమణారెడ్డి మాట్లాడుతూ.. మా పాఠశాల విద్యార్థి జాతీయ జట్టుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపా రు. ఈ అబ్బాయికి భవిష్యత్తులో అంతర్జాతీయ జట్టుకు ఎంపిక కావడానికి మా పాఠశాల తరుపున అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రమణారెడ్డి, ఏటి సుజాత, ప్రధానోపాధ్యాయులు రేణుక, సిబ్బంది రాఘవేంద్రరావు, కృష్ణ మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, ఓబిలేసు, మహేష్, ప్రదీప్ మొదలగు వారు పాల్గొన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

## 120 కుటుంబాలు వైసీపీలోకి చేరిక



వైకాపాలో చేరుతున్న టీడీపీ నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో

పెద్దపప్పూరు మండలం తబ్జుల్లా, శింగనగుట్టపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి (బాబు), ఓబిరెడ్డి, సుబ్బారెడ్డి, రామచంద్ర, నరసింహులు కుటుంబాలతో తోపాటు మరో 115 కుటుంబాలు టిడిపి పార్టీని వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్ఆర్‌సిపిలోకి చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైఎస్ఆర్‌సిపి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

## అప్పర్ భద్రతో ఎడారిగా మారనున్న రాయలసీమ

### - హెచ్‌ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టకు పెద్ద దెబ్బ - హంద్రీనీవాతో సీమలో చిగురించిన ఆశలు - అప్పర్‌భద్రతో సీమకు తూట్లు పొడిచిన బిజెపి

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటకలో తుంగభద్ర జలాశయంకు ఎగువ భాగంలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300 కోట్లు కేటాయించడంతో రాయల సీమ ఎడారిగా మారే ప్రమాదం కనిపిస్తోంది. ముఖ్యంగా కర్నూలు, అనంత పురం , కడప జిల్లాల నీటి వనరులకు సమస్యగా మారనుం ది. ఒక్క అనంత పురం జిల్లాలోని హెచ్‌ఎల్‌సి ఆయకట్టు, కర్నూలు జిల్లాలోని ఎల్ఎల్‌సి ఆయకట్టు దశాబ్దాల కాలం నుంచి సమస్యలో ఇరుక్కుపోయింది. తుంగభద్ర జలాశయం నుంచి నిర్ణయించిన కోటా నీరే రాక హెచ్‌ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో హంద్రీనీ వా సుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాల్లో హెచ్ ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులతోపాటు మిగతా రైతుల్లో కూడా ఆశలు చిగురిస్తున్నాయి. శ్రీశైలం జలాశయం, లోతట్టు ప్రాంతం నుంచి ఎత్తి పోతల పథకం ద్వారా హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనం తపురం జిల్లాలకు ఓ మోస్తారు నీరు అందిస్తోంది.

సాగు నీటితోపాటు తాగు నీటి అవసరాలు కూడా హంద్రీనీవా జలాశయం కొండంత అండగాఉంది. ఒకవైపు హెచ్‌ఎల్‌సి, మరోవైపు హంద్రీనీవా పథకం వల్ల అనంతపురం జిల్లా లో సాగునీటి వనరులు మెరుగవుతున్నాయి. రెండుమూడేళ్లుగా నిధుల లేమి తో హంద్రీనీవా ముందుకు అడుగులు పడటం లేదు. హెచ్‌ఎల్‌సి ఆధునీ కర ణ కావడం లేదు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే గోరుచుట్టుపై గొడ్డలి వేట న్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300 కోట్లుకేటాయిం చడంతో రాయలసీమ రైతుల్లో భయానక వాతావరణం నెలకొంది. అప్పర్‌బ‌ద్ర ప్రాజెక్టు పూర్తిస్థాయిలో విజయవంతం అయితే తుంగభద్ర జలాశయానికి నీరు తగ్గుతుంది. ఆ ప్రభావం రాయలసీమతోపాటు ఆంధ్ర, తెలంగాణపై కూడా పడే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయానికి నీరు తగ్గే అవకాశం ఉంది. అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం కొన్నేళ్లుగా నిర్మాణం సాగుతోంది. ఇప్పుడు కొత్తగా భద్ర నదిపై అప్పర్‌భద్ర ప్రాజెక్టును కర్ణాటక కట్టలేదు. కొన్నేళ్లుగా నిబంధనలను ఉల్లంగిస్తూ ఆంధ్ర, కర్ణాటక విజ్ఞప్తులను పెడ చెవిన పెడుతూ అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి సొరంగాలను కూడా పూర్తి చేసో ్తంది. అప్పర్‌భద్ర ప్రాజెక్టును మరింత విస్తరించి నాలుగు జిల్లాల్లో నీటి వన రులను పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్రం 5,300 కోట్లు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఎన్నికలు ముంచు కొస్తున్నందున నాలుగు రాష్ట్రాల్లో మెజార్టీ సీట్లు సాధించాలన్న లక్ష్యంతోనే కేంద్రంలోని బిజె పి ప్రభుత్వం కర్ణాటకలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి వంతపాడినట్లు కనిఐ ిస్తోంది. కర్ణాటకలో అప్పర్‌భద్ర, మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా తుం గ, భద్ర నదుల నుంచి నీటిని తోడి కర్ణాటకలోని చిత్రదుర్గ, తుమకూరు, దావనగెరె, చిక్కమంగళూరు జిల్లాలకు సాగు నీటిని అందించాలన్న లక్ష్యం గా ఉన్నారు. 2,25,515 హెక్టార్లకు సాగు నీరు అందించాలని పథకం రూ పొందించారు. అందులో భాగంగా 367 చెరువులను కూడా నింపను న్నారు. భద్ర నదిపై కర్ణాటక నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం పూర్తి అయితే హెచ్‌ఎల్‌సి, ఎల్ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలుబండ డైవర్స్ స్కీం కింద ఉన్న ఆయకట్టు దెబ్బతింటుంది. ఈ విషయంలో ఆంధ్రతోపాటు తెలంగాణ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం విమర్శనాత్మకంగా మారింది. తుంగ భద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు హెచ్‌ఎల్‌సి, కర్నూలు జిల్లాకు ఎల్ఎల్‌సి ఉంది. తుంగభద్ర జలాశయంకు రాబోయే రోజుల్లో నీరు తగ్గితే.. ఆ ప్రభావం హెచ్‌ఎల్‌సి, ఎల్ఎల్‌సిపైనే కాకుండా హంద్రీనీ వాపై కూడా పడే అవకాశం ఉంది. అనంతపురం జిల్లాలోని 26,75,764 ఎకరాల సాగు భూమి ఉంది. ఇందులో 1,45,236 ఎకరాలకు సాగు నీరు అందుతోంది. హెచ్‌ఎల్‌సి ద్వారానే సాగు నీరు అందుతోంది. ఈ మధ్య కాలంలో హంద్రీ నీవా వల్ల హెచ్‌ఎల్‌సి ఆయ కట్టు పరిస్థితి, అనంత రైతుల పరిస్థితి మెరుగ వుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు రాయలసీమ రైతులకు ఉపయోగపడే విధంగా తుంగభద్ర వరద కాలువ లాంటి పథకాన్ని ప్రవేశ పెట్టి అందుకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి ప్రత్యామ్నాయంగా కర్ణాటక రైతులకు ఉపయోగపడే విధంగా ఏమైనాచర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో రాయలసీమ బిజెపి నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారు. ఆ హామీలన్నీ ఏమయ్యాయని సీమ ప్రజానీకం నిలదీసే రోజులు దగ్గరున్నాయి. ఇదే సమయంలో ప్రస్తుం లోక్ సభ సమావేశాలు జరుగుతున్నందున వైసీపీ, టీడీపీ లోక్ సభ సభ్యులు ఇతర పార్టీల సభ్యులను కలుపుకుని ఈ సమస్యపై గట్టిగా నిలదీయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.


అప్పర్‌భద్ర లిఫ్ట్ వద్ద సొరంగం నిర్మిస్తున్న దృశ్యం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులును కలిసిన ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం నాయకులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం అభివృద్ధికి తన వంతుగా సహకారాలు అందిస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారని రెడ్డిసంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్.రా మకృష్ణారెడ్డి తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిసంఘం అభివృద్ధి కోసం, అనంతపురంలో ఏర్పాటుచేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ప్రతిష్ఠ కార్యాక్రమానికి రావలసిందిగా కోరడమైనదని తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైనా శ్రీశైలం, ద్వారకా తిరుమల, సింహాశలం, పెన్నహోబిలం, కసాపురం పుట్టపర్తి వంటి ప్రదేశాలలో గృహాలు, కళ్యాణ మంటపాలు నిర్మించడానికి స్థలం కేటాయించాలని, అలాగే ఆత్మకూరు, కూడేరు, తాడిపత్రి ప్రదేశాలలో రెడ్డి కమ్యూనిటి భవనాలు నిర్మించడానికి ప్రభుత్వ నుంచి భూమి కేటాయించి, భవన నిర్మాణాలకు సహకరించాలని కోరామన్నారు. ఎక్కడెక్కడ ఏఏ నిర్మాణాలు చేపట్టాలనుకున్నది, వ్రాతపూర్వ కంగా తెలయజేసిన ఎడల అందుకు సంబంధించిన విషయాన్ని పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తానని హామియిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘ ం రాష్ట్ర వ్యవస్థాపక కోఆర్డీనేటర్ గంగలకుంట నరేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బైపురెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి సునీల్‌రెడ్డి, అనంతపురం జిల్లా రెడ్డిసంఘం అధ్యక్షులు రేనాటి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


ప్రభుత్వ సలహాదారుని కలిసిన జిల్లా రెడ్డి సంఘం నాయకులు

## అండర్-14 బ్యాస్కెడ్ బాల్ పోటీల్లో అనంత క్రీడాకారుల ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నూజివీడు జిల్లాలో జరిగిన అండర్-14 బాస్కెట్ బాల్ 66 స్కూల్ గేమ్స్‌లో అనంతపురం జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబర్చి బాయ్ స్ థర్డ్ ప్లేస్ రావడం జరిగింది. ఈ క్రీడల్లో ప్రతిభ కనబర్చి క్రీడాకారులు జాతీయ స్థాయికి సెలెక్ట్ అవ్వడం జరిగింది. అండర్-14 గర్ల్ స్ దీప్తి స్థాయి, బాయ్ స్ సంజయ్‌రెడ్డి, భరత్‌సింహారెడ్డి, జాతీయస్థాయి సెలెక్ట్ అవ్వడం జరిగింది. జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రవికుమార్, మొరార్జీ యాదవ్, శంకరన్న, రమేష్ పిడిలు అభినందించారు.


గెలుపొందిన క్రీడాకారులు

## శ్రీ చైతన్య కళాశాల వారిచే రిక్రూ ట్‌మెంట్ డ్రైవ్

ఎస్కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పాలిమర్స్ సెమినార్ హాల్‌లో శ్రీ చైతన్య కళాశాల వారిచే రిక్రూ ట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభం సమయంలో ముఖ్య అతిథిగా యూనివర్సి టీ రెక్టార్ ఆచార్య మల్లికార్జునరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో అన్ని విభాగాల నుంచి చివరి సంవత్స రం చదువుతున్న ఆసక్తి ఉన్న విద్యార్థులను హాజరు కావాల్సి ందిగా తెలిపారు. అన్ని విభాగాల నుంచి దాదాపుగా 142 మంది విద్యార్థులు ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. వారి నుంచి దాదాపుగా 80 మందికి పైగా విద్యార్థులను స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి తరువాత డెమోను ఆధారంగా చేసుకుని ఎంపిక చేసుకోవడం జరిగింది. ఎంపికైన వారిని శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో పని చేయుటకు వారికి సెలక్షన్ లెటర్లు అందజేశారని పిఆర్ఓ డాక్టర్ కె.రామ్‌గోపాల్ తెలిపారు.


మాట్లాడుతున్న యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య మల్లికార్జునరెడ్డి

## సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో అనంత క్రీడాకారుల ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఏలూరులో జరిగిన 66వ స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థా యి పోటీలలో అనంతపురంజిల్లా క్రీడాకారులు 14 గర్ల్ స్ విన్నర్స్‌గా రావ డం జరిగింది. ఈ క్రీడా ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయ స్థాయికి సెలెక్ట్ అవ్వడం జరిగింది. అండర్-14 గర్ల్ స్ రాజేశ్వరి వసంత కావ్య దీక్షిత మహాలక్ష్మి శశిభాయ్స్‌లో జాతీయ స్థాయిలో సెలెక్ట్ అవడం జరిగింది. ఈ క్రీడాకారులను అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రవికుమార్, పిడి వేణు, టీమ్ మేనేజర్స్‌గా శివ, అరహంతుల్లా క్రీడాకారులు అభినందించడం జరిగింది.


గెలుపొందిన క్రీడాకారులు

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన రైతు బిడ్డ

అనంతపురం రూరల్, ఫిబ్రవరి07ప్రభాతవార్త:

అనంత జిల్లా కనేకల్ మండలం పెద్ద తుమ్మెగనూరు గ్రామానికి చెందిన నల్లంపల్లి రాధారెడ్డి, నల్లంపల్లి యశోదమ్మ కుమారుడు నల్లంపల్లి ఆదర్శరెడ్డి జేఈఈ మెయిన్స్ లో 97.15 శాతం మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భ ంగా ఎన్.ఆదర్శరెడ్డి మాట్లాడుతూ నా తల్లిదండ్రులు రైతు పని చేస్తు నన్ను నగరంలోని ఓ ప్రవేట్ కళాశాలో చదివించడం జరిగిందని వారి కష్టని దృష్టి లో పెట్టుకుని బాగా చదువుకుని జేఈఈ మెయిన్స్ పరీక్ష రాయడం జరిగిం దని ఒక రైతు బిడ్డగా ఆ పరీక్షలో 97.15 శాతం మార్కులు రావడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.


ఎన్.ఆదర్శరెడ్డి

## ఎన్ఎంఎంఎస్ పరీక్ష కీ కు అభ్యంతరాలు 12న సాయంత్రం 5లోపు తెలియజేయవచ్చు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

2022-23విద్యా సంవత్స రమునకు గాను నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) ఆదివారం ప్రశాంతంగా నిరవహించడం జరిగింది. ఈ పరీక్షకు సంబంధించిన కీ ఇన్షియల్ కీ 6 నుంచి ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కార్యాలయం వారి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని జిలా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రాథ మిక కీ విషయంలోని అభ్యంతరములు 12న సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత స్కూల్ లాగిన్‌లో గల గ్రీవెన్స్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో స్వీకరించబడునని, సరైన ఆధారాలు ఉన్న అభ్యంతరాలు మాత్రమే పరిశీలించబడుతాయని అందులో పేర్కొన్నారు.

